GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్స్,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 23-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్








**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

హైద్రాబాద్ కమిషనరేట్ పరిధిలో పాహాడీ షరీఫ్ పోలీసుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్టుగా కనిపిస్తుందని ప్రజలు భావిస్తున్నారు ఏదైనా నేరాలు ఘోరాలు జరిగినప్పుడు ప్రధాన పాత్ర వహిస్తున్న సీసీ కెమెరాలు శ్రీశైలం ప్రధాన రహదారి పై నేలకొరిగాయి. కెమెరాల పరివేక్షణ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఉన్న పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అనేది ప్రశ్నగా మారింది.రావిర్యాల నుండి హైదరాబాద్ కు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. రావిర్యాల నిండి రావిర్యాల గేటు వరకు 6 కి. మీ.దూరం ఉంటుంది ఈ నేపథ్యంలో ఏదైనా నేర సంఘటనలు జరిగితే వారిని ఎలా గుర్తిస్తారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.8 నెలల నుండి సి సి కెమెరాలు స్తంభాలకు కిందికి వేలాడుతున్న పోలీసులు నిత్యం పెట్రోలింగ్ చేస్తున్న వాటిపై దృష్టి ఎందుకు పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శ్రీశైలం ప్రధాన రహదారి కావడంతో రావిర్యాల నుండి హైద్రాబాద్ కు వెళ్ళాలంటే రోడ్డు దాటేటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ప్రమాదాలు జరిగినప్పుడు నేరం ఎవరిది అని గుర్తించడానికి కష్టంగా ఉంటుంది. సి సి కెమెరాలు ఉన్నట్టయితే సులువుగా గుర్తించి బాధితులకు తగిన న్యాయం చేయవచ్చని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా పనిచేయని సి సి కెమెరాలు త్వరగా బిగించాలని వాహనదారులు పహాడి షరీఫ్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం



2లో

## ఆమీన్పూర్‌ను జీహెచ్ఎంసీలో ఆదర్శ సర్కిల్‌గా తీర్చిదిద్దుతాం



- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి
- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- రూరూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- బీరంగూడకు రూ.9.03 కోట్ల అభివృద్ధి నిధులు
- పెండింగ్ పనులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తర్వాతే సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచన
- రూ.130 కోట్లతో ఎస్టీపీ ప్రాజెక్టుకు భూమి అన్వేషణ
- బీరంగూడ--అమీన్‌పూర్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ప్రజలకు ఇచ్చిన హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం మంత్రి వివేక్

5లో

# బంగారు ఆభరణాల దొంగలు అరెస్ట్




## పనిచేసే కంపెనీకే కన్నం వేసిన సేల్స్ ఎగ్జిక్యూటివ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ బంజారాహిల్స్ పరిధిలో పనిచేసే కంపెనీకే కన్నం వేసి కిలోకు పైగా బంగారాన్ని కాజేసిన ఇద్దరిని నగర కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ బృందం, బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. బుధవారం సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కర్ణాటకకు చెందిన సున్ కాంబ్లే హరీశ్ గురుకృప ఎక్స్‌పోర్ట్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగబాధ్యతల్లో భాగంగా అతడు కృష్ణ పెరల్స్, శ్రీ జువెల్లర్స్, అపర్ణ జువెల్లర్స్, జోయలుక్కాస్, మానేపల్లి జువెల్లర్స్ వంటి ప్రముఖ రిటైల్ జ్యువెలరీ షాపులను సందర్శించేవాడు. వారికి నూతన డైమండ్, గోల్డ్ డిజైన్లను చూపిస్తూ ఆర్డర్లు తీసుకుని డెలివరీ చేసేవాడు. అనంతరం వారి నుంచి చెక్కులు సేకరించి ఆఫీసులో సమర్పించేవాడు. ఈ క్రమంలో కంపెనీకి చెందిన బంగారు ఆభరణాలను లాకర్‌లో భద్రపరచడం హరీశ్ గమనించాడు. తన ఆర్థిక ఇబ్బందుల వల్ల, వ్యక్తిగత అవసరాల కోసం కంపెనీలోని బంగారం దొంగిలించాలని పథకం వేశాడు. ఇందుకోసం హైటెక్ సిటీలో పనిచేసే తన సోదరుడు ఆకాశ్‌ను భాగస్వామిగా చేసుకున్నాడు. జూలై 16న ఆఫీసు వద్ద రెక్కీ నిర్వహించి చోరీకి విఫలయత్నం చేశారు. మర్నాడు రాత్రి ఇద్దరూ ఆఫీసుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, బాత్‌రూమ్ గ్రిల్స్ విరగ్గొట్టి లోపలికి ప్రవేశించాడు. లాకర్ తెరిచి అందులో ఉన్న 1.028 కిలోల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అనంతరం ఆ ఆభరణాలను తన సోదరుడు ఆకాశ్‌కు ఇవ్వగా దాచిపెట్టాడు. నేరం చేసే సమయంలో నిందితులు తమను కనిపెట్టకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు డీసీపీ వివరించారు. కంపెనీ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌తోపాటు కొన్ని సాంకేతిక ఆధారాలతో నిందితులను మంగళ్‌హట్‌లో పట్టుకున్నారు. వారి నుంచి చోరీకి గురైన మొత్తం 1.028 కిలోల బంగారం(7 గొలుసులు, 7 జతల కమ్మలు)ను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ అరెస్ట్‌లో టాస్క్‌ఫోర్స్ జూబ్లీహిల్స్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఛత్రాసింగ్ యాదేందర్, ఎస్ఐ మహ్మద్‌జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

అమీర్‌పేట్, జూలై 22 :బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో చివరి ఘట్టమైన అమ్మవారి రథోత్సవం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. దీంతో మూడు రోజుల పాటు జరిగిన ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవాలు ముగిశాయి. రథోత్సవంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. చక్కటి పూలతో అలంకరించిన రథంపై ప్రతిష్ఠించిన అమ్మవారికి ఎమ్మెల్యే తలసాని, దేవాలయ ఛైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, ఈవో వినోద్‌రెడ్డిలతో కలిసి పూజలు నిర్వహించి రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ అమ్మవారి కల్యాణోత్సవానికి వివిధ విభాగాల అధికారులతో పాటు రాజకీయాలకు అతీతంగా బల్కంపేట వాసులంతా ఒక్కటై విజయవంతం చేశారన్నారు. అమ్మవారు చల్లగా చూడడం వల్ల వర్షాలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. అయితే ఎప్పటిలాగే రథోత్సవం ప్రారంభమైన కొద్ది సేపటికే భారీ వర్షం ప్రారంభమైంది. వర్షంలోనే విద్యుత్ కాంతుల మధ్య అమ్మవారి రథాన్ని ముందుకు కదిలించారు. పోతరాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల మధ్య ముందుకు కదులుతున్న అమ్మవారి రథోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో భాగస్వాములయ్యారు. ఇదిలా ఉంటే అమ్మవారి రథానికి స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన వేదికల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న డీజే చప్పుళ్లను పోలీసులు నిలిపివేయించారు. బల్కంపేట రహదారులపై ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా డీసీపీ రమణారెడ్డి నేతృత్వంలో ఏసీపీ రాఘవేంద్రరావు, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలు అడుగడుగునా బందోబస్తు ఏర్పాటు చేశారు. అమీర్‌పేట్, జూలై 22 :పాతబస్తీలోని ఉమ్మడి దేవాలయాల కమిటీ బుధవారం ఉదయం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పించుకుంది. కమిటీ అధ్యక్షుడు మధుసూధన్ యాదవ్ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లు, పోతరాజు నృత్యాలతో బోనం సమరించేందుకు ఎల్లమ్మ ఆలయానికి తరలివస్తున్న కమిటీ ప్రతినిధులకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్‌రెడ్డి, ఎం.హనుమంతరావు, దాడి ప్రవీణ్‌రెడ్డి, వడ్డె కరుణాకర్‌రెడ్డి, కట్టా బలరాం, రాజేష్ ముదిరాజ్, వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు నర్సింహ ఆధ్వర్యంలో ఎల్లమ్మ అమ్మవారి రథానికి స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన స్వాగత వేదిక ఆకట్టుకుంది. పోతరాజుల వేషాల్లో మరుగుజ్జులు చేసిన నృత్యాలు వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.



# గంజాయి విక్రేతల అరెస్టు

## సుమారు 27 కిలోల గాంజా పట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద రూ.7లక్షల విలువైన 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ క థనం ప్రకారం.. ఒడిశా బరంపూర్‌కు చెందిన నకుల్ యాద వ్(27) స్వగ్రామం నుంచి గంజాయిని నగరానికి తరలించాడు. శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో డెలివరీ చేసేందుకు కోసం నిరీక్షిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం దాడి చేసి నకుల్ యాదవ్‌ను అరెస్టు చేశారు. నిందితుడి వద్ద రూ. 7లక్షల విలు వచేసే 14 కిలోల గంజాయి, రూ. 2,890 నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సైబరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**మల్కాజిగిరిలో...**

ఫతేనగర్‌కు చెందిన వానిక(40) తన నివాసంలో గంజాయి విక్రయిస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితురాలి ఇంటిపై దాడులు నిర్వహించారు. 620గ్రాముల గంజాయి లభించింది. దీంతో నిందితురాలు వానికను అరెస్టు చేసి, తదుపరి విచారణ నిమిత్తం కేసును మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

# ఇండిగో ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ లైంగికదాడి

## పోలీసుల అదుపులో నిందితుడు

శంషాబాద్ రూరల్, జూలై 22: ఇండిగో ఎయిర్‌లైన్స్ ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ బుధవారం కేసు వివరాలు వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థలో క్యాబిన్ క్రూగా ఉద్యోగం చేస్తున్న బాధితురాలిని ప్రతిరోజు క్యాబ్ డ్రైవర్ ప్రశాంత్‌కుమార్ తీసుకుపోయేవాడు. ఈనెల 20న మధ్యాహ్నం సమయంలో బాధితురాలిని శంషాబాద్ నుంచి ఎయిర్‌పోర్టుకు క్యాబ్‌లో తీసుకుపోతున్న ప్రశాంత్‌కుమార్ మొయిన్‌రోడ్డు బంద్ ఉందని చెప్పి ఎయిర్‌పోర్టులోని నిర్మాణంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో అక్కడినుంచి పారిపోయాడు. తదనంతరం బాధితురాలు ఎయిర్‌పోర్టు అవుట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు ప్రశాంత్ కుమార్‌ను



## పోలీసు సేవల మెరుగుదలే లక్ష్యం : ఎస్పీ సంకీర్త్

- పలిమెల పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- రికార్డులు, సీసీ కెమెరాలు, పరిశుభ్రతపై ఎస్పీ సమీక్ష

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీస్ స్టేషన్‌ను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువగా అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ తనిఖీలో స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు, భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, మాల్ఖానా నిర్వహణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను ఎస్పీ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మర్యాదపూర్వకంగా, పారదర్శకంగా, నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మకు ఆషాఢ ప్రత్యేక పూజలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** మాదాపూర్ గుట్టల బేగంపేట్ కాకతీయ హిల్స్ లోని శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగే ఈ ప్రత్యేక పూజలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు వస్తుంటారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వాసంతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ కక్షపూరిత రాజకీయం - - నిలువునా ఎండిపోతున్న రైతన్న పొలాలు!

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు
కల్లూరి రాం చంద్రారెడ్డి



**రాజాపేట, జూలై 22(క్రైమ్ మిర్రర్):** "రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. వర్షాలు పడక, వేసిన మెట్ట పంటలు, వరి పొలాలు కళ్ల ముందే ఎండిపోతుంటే... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం అత్యంత దారుణం." రైతుల కడుపులు కొట్టే పనిచేయడం అత్యంత దుర్మార్గం "మీకు బీఆర్ఎస్ పార్టీపై, కేసీఆర్ పై రాజకీయ కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కొండి. అంతేగానీ, బీఆర్ఎస్‌పై ఉన్న అక్కసుతో, కుళ్ళుతో పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఆగం చేయడం ఏ రకమైన పాలన? ఇది రైతుల ఉసురు పోసుకోవడమే!" "మేడిగడ్డ బ్యారేజీలో కేవలం 3 పిల్లర్లు కుంగాయనే నెపంతో కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను బంద్ పెట్టారు. రిపేర్లు చేసి నీటిని తోడే అవకాశం ఉన్నా... కన్నెపల్లి నుంచి ఒక్క బొట్టు నీటిని కూడా ఎత్తిపోయకుండా గోదావరి జలాలను వృథాగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. కన్నెపల్లి, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను ఖాళీగా ఉంచి రిజర్వాయర్లను వెలవెలబోయేలా చేశారు."గత సంవత్సరం ఇదే సమయానికి కేసీఆర్ కాళేశ్వరం జలాలతో ఆలేరు నియోజకవర్గంలోని చివరి కాలువ (టైల్ ఎండ్) వరకు నీళ్లు పారాయి, చెరువులు కళకళలాడాయి. కానీ ఈ రోజు ఆలేరు కాలువల్లో నీళ్లు లేక, భూగర్భ జలాలు పడిపోయి, బోర్లు ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు."తెలంగాణను ఎడారిగా మార్చిన కాంగ్రెస్ పాలనను తుడిచిపెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు నీళ్లిచ్చి తెలంగాణను దేశానికే 'అన్నపూర్ణ'గా తీర్చిదిద్దింది కేసీఆర్ . ఆ పంట సిరులను చూసి తట్టుకోలేకనే ఈ ప్రభుత్వం నీళ్లను ఆపేసింది." వెంటనే పంపింగ్ ప్రారంభించాలి: కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటి ఎత్తిపోతలను తక్షణమే ప్రారంభించి సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను, తద్వారా కొండపోచమ్మ, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపాలి. కాలువల ద్వారా ఆలేరు నియోజకవర్గములోని చెరువులను నింపాలి. గందమల్ల చెరువు ద్వారా నీటిని కిందకి విడుదల చేయాలి. "ప్రభుత్వం ఇప్పటికైనా తన పంతాన్ని విడనాడి, రాజకీయాలు పక్కనబెట్టి రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వాలి. లేకపోతే రైతుల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి నీళ్లు సాధించుకునే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం!" బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సటు తిరుమలేష్ ఆధ్వర్యంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల నాయకులు ఎర్రకోకుల జస్వంత్ గుంటి మసూదన్ రెడ్డి నాగర్తి గోపాల్ రెడ్డి బొంగు ఉప్పలయ్య చింతలపూడి వెంకటారెడ్డి సోమలింగం బాలకృష్ణ భోగ హరినాథ్ బిక్షపతి కరుణాకర్ మధుసూదన్ రెడ్డి అంబాభాయ్ హర్షవర్ధన్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి యమ్మ భాస్కర్ రాము నాయక్ లక్ష్మణ్ నాయక్ చంద్రమౌళి వెంకట్ రెడ్డి సురేష్ దేవుల నాయక్ కుమ్మరి పుల్లయ్య ఉప్పలయ్య ధర్మేందర్ సింగ్ చెరుకు కనకయ్య మైపాల్ ఉపేందర్ సింగ్ రవి సందుల వెంకటేశ గొంగోని గోపాల్ గౌడ్ ఎమ్మ ఎల్లయ్య సతీష్ వెంకటేష్ గౌడ్ ప్రశాంత్ హరినాధం గొడుగురాజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో డా. సురేందర్ రెడ్డి ప్యానెల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** ఖమ్మం తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనిట్ ఎలక్షన్లలో డా. కే సురేందర్ రెడ్డి ప్యానల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు, యస్ ఆర్&బిజిఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మం యూనిట్ అధ్యక్షులుగా డా. వి బ్రహ్మం కార్యదర్శిగా డా. బూరుగు శ్రీనివాస్ కోశాధికారిగా డా. డి సుజాత ఉపాధ్యక్షులుగా డా. ఇనుపనూరి కిరణ్ కుమార్ కౌన్సిల్ మెంబర్ గా పళ్ళ శ్రీనివాస్ ఎన్నికయ్యారు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం యూనిట్ అధ్యక్షులుగా డా. ఎస్ శ్యామలాదేవి, కార్యదర్శిగా సిహెచ్ మల్లేశం ఎన్నికైనారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి అధ్యక్షులుగా డా. జి శ్రీనివాస్ కుమార్ కార్యదర్శిగా డా. ఎస్ శ్యాం ప్రసాద్ ఎన్నికయ్యారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర యూనిట్ అధ్యక్షులుగా డా. ఎం రవీందర్ రెడ్డి కార్యదర్శిగా డా. జి అరుణ ఎన్నికయ్యారు జే.వి.ఆర్ ప్రభుత్వ కళాశాల సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులుగా డా. ఎస్ బాబు కార్యదర్శిగా డా. సిహెచ్ పూర్ణచందర్ ఎన్నికయ్యారు, కొత్తగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా ఎన్ విద్యా ప్రవీణ కార్యదర్శిగా డాక్టర్ బి వెంకన్న ఎన్నికయ్యారు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా బి కొండలరావు, కార్యదర్శిగా డా. డి రమేష్ ఎన్నికైనారు, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా టి ప్రభాకర్, కార్యదర్శిగా డా. ఎం వెంకటేశ్వర్లు ఎన్నికైనారు, మణుగూరు ప్రభుత్వ కళాశాల అధ్యక్షులుగా రాపల్లి వీణ భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూనిట్ అధ్యక్షులుగా డా కపిలభారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక సభ్యులు ఏకాభిప్రాయంతో జిల్లాలలోని వివిధ కళాశాల యూనిట్లలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ గోపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎన్. మాధవరావు కు ఎన్నికైన సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. డా. కే సురేందర్ రెడ్డి గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా జూనియర్ కళాశాల సర్వేస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ది పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు ఎన్నికైన సభ్యులు వివరించారు. జులై 26న జరిగే జిల్లా ఎన్నికలలో ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది.



# పెబ్బేరులో వైభవంగా వారాహి నవరాత్రులు

**లక్ష్మీ గణపతి హోమం**

**వనపర్తి జులై 22 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ లలితా త్రిపురసుందరి దేవి సన్నిధానంలో ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వారాహి దేవి అత్యంత శక్తివంతమైన దేవతగా భక్తులు విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ మహిళలు విశేష భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ప్రతి రోజూ భిన్నమైన అలంకరణలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. వివిధ పుష్పాలు, ఆభరణాలు, సంప్రదాయ అలంకరణలతో దర్శనమిచ్చిన శ్రీ వారాహి



దేవిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు వెంకటేశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మహిళా భక్తులు, యువత, గ్రామ పెద్దలు మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల జై వారాహి మాత నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘంలో యువ నాయకుడికి అత్యున్నత బాధ్యత!

**రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా కొల్లోజు శివకుమార్ నియామకం**

**ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపు -- రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైన నియామకం**

**ఆత్మకూరు జులై 22 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పనిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ మాజీ విద్యార్థి నాయకుడు, ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లోజు శివకుమార్కు తెలంగాణ ఉద్యమకారుల సంఘం అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది. ఆయనను తెలంగాణ ఉద్యమకారుల సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తెలంగాణ ఉద్యమకారుల వర్గాల్లో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉద్యమం కోసం పోరాడిన యువతకు సంఘం పెద్దపీట వేస్తోందనే సంకేతంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన శివకుమార్‌కు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం ఆయన ఉద్యమ ప్రస్థానానికి లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పలువురు తెలంగాణ



ఉద్యమకారులు శివకుమార్‌ను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కొల్లోజు శివకుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పరిరక్షణ, విద్యార్థి విభాగం విస్తరణ, యువతను ఉద్యమ స్ఫూర్తితో సంఘటితం చేయడం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ విలువలను భావితరాలకు చేరవేసే దిశగా విద్యార్థి విభాగాన్ని మరింత బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఒకే వేదికపైకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# వారాహి నవరాత్రుల్లో గీతార్చన పుస్తకాల పంపిణీ

**వనపర్తి. జులై 22 క్రైమ్మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలకు, భక్తులకు లక్ష యువగళ గీతార్చన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు కుటుంబంలోని పెద్దల ప్రవర్తనపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు టెలివిజన్ సీరియళ్లకు దూరంగా ఉండి భగవద్గీతతో పాటు ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను చదవడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తల్లులే పిల్లలకు మంచి సంస్కారం, క్రమశిక్షణ, ధార్మిక విలువలను నేర్పించే ప్రధాన బాధ్యతను నిర్వర్తించాలని, నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంపిణీ చేసిన గీతార్చన పుస్తకాలను ప్రతిరోజూ చదివి ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బోయిల చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు బసాల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా సంస్కార శిక్షణ ప్రముఖ్ నాగిరెడ్డి, మండల ప్రఖండ అధ్యక్షులు అస్కని ఆనంద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా, మండల కమిటీ సభ్యులు, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.





# ఘనంగా వారాహి దేవి గుప్త నవరాత్రులు..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్.....**

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** దీప్తి శ్రీనగర్ పరిధిలోని శ్రీ జగద్రక్షక ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం మరియు పీజేఆర్ ఎంక్లేవ్ రోడ్డు, దీప్తి శ్రీనగర్‌లో నిర్వహిస్తున్న శ్రీ వారాహి దేవి గుప్త నవరాత్రుల మహోత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మిరియాల ప్రీతమ్, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రసాద్ గురు స్వామి, పరదేశి నాయుడు, ధర్మ, కాలనీవాసులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్ట్‌కార్డుల్లో కేజీబీవీ సిబ్బంది గోడు

**సమాన వేతనం, సమ్మె కాలం జీతాలు చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 22 క్రైమ్ మిర్రర్:** రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లేందుకు గుండాల మండల కేజీబీవీలో సిబ్బంది రాసిన పోస్ట్‌కార్డులను యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అమలులో ఉన్న ఆరోగ్య పథకాలను కేజీబీవీ సిబ్బందికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, వారి న్యాయమైన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల టీఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పులకరం వెంకటేష్, కేజీబీవీ ఓఎస్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# “నేను సైతం”లో భాగంగా సీసీటీవీ జియో ట్యాగింగ్‌పై సైబరాబాద్ సీపీ సమీక్ష....



**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ పై సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ బుధవారం సమీక్ష నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అన్ని సీసీటీవీ కెమెరాలను జియో ట్యాగింగ్ చేసి డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్త కెమెరాలను వెంటనే ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి స్టేషన్‌లో పర్యవేక్షణకు ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, పనిచేయని కెమెరాలను మరమ్మతులు చేయించాలన్నారు. అదేవిధంగా డీవీఆర్ వ్యవస్థలను దశలవారీగా ఎన్‌వీఆర్ సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేసి, పోలీస్ స్టేషన్ల నెట్‌వర్క్‌ను సెంట్రల్ కంట్రోల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# ద్వారకామాయి కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కమిటీ సభ్యులకు సహకరించి కాలనీలను అభివృద్ధిపరుచుకుందాం : లార్డ్స్ బీరప్ప**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 59వ డివిజన్ జిల్లెలగూడ పరిధిలోని ద్వారకామాయి కాలనీలో మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, భద్రత, దేవాలయాల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా కరుణాకర్ యాదవ్, ట్రెజరర్ పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా సందీప్ గౌడ్, రవీందర్ రెడ్డి, సలహాదారుగా రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రవీందర్ కుమార్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా, నూతన కమిటీ కాలనీలోని దుర్గాపోచమ్మ ఆలయం మరియు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్వహణ బాధ్యతలను కూడా స్వీకరించింది. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో కాలనీ సభ్యులు పురుషోత్తం, సంకత్, ప్రసాద్, అమర్, అక్కు జైన్, మల్లేష్, లక్ష్మీ నరసింహాతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసితులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, నూతన కార్యవర్గం కాలనీ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ నూతన కమిటీకి సహకరించి కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఆమీన్పూర్‌ను జీహెచ్ఎంసీలో ఆదర్శ సర్కిల్‌గా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి
- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- రూరూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- బీరంగూడకు రూ.9.03 కోట్ల అభివృద్ధి నిధులు
- పెండింగ్ పనులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తర్వాతే సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచన
- రూ.130 కోట్లతో ఎస్టీపీ ప్రాజెక్టుకు భూమి అన్వేషణ
- బీరంగూడ--అమీన్‌పూర్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ప్రజలకు ఇచ్చిన హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం మంత్రి వివేక్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 22:** అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమీన్పూర్‌ను జీహెచ్ఎంసీలో ఆదర్శ సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మహిళా కమిషన్ సభ్యురాలు శశికల యాదవ రెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ ప్రస్తుతం మహిళా భవనంలో కొనసాగుతోందని, 2022లో కొత్త భవన నిర్మాణానికి 2 ఎకరాల 2 గుంటల స్థలం కేటాయించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వాటర్ వర్క్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాకే సీసీ రోడ్లు వేస్తే ప్రభుత్వ నిధులు వృథా కాకుండా ఉంటాయని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.130 కోట్ల ఎస్టీపీ ప్రాజెక్టు కోసం చిట్కుల్‌లో 15 ఎకరాల భూమిని అధికారులు గుర్తించారని, అవసరమైతే బీహెచ్ఈఎల్‌లో ఇప్పటికే ఉన్న ఎస్టీపీ వినియోగంపై కూడా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ ఆమీన్పూర్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను



వేగవంతం చేయాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, స్మశానవాటిక అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బీరంగూడ డివిజన్‌కు రూ.9.03 కోట్ల నిధులు మంజూరు కావడంపై రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీరంగూడ, అమీన్‌పూర్ ప్రాంతాలను ఆదర్శ ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పక పాటించాలి






**ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన..**

**యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు...**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**చౌటుప్పల్ సిఐ జి మన్మథ కుమార్**


**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జులై 22,(క్రైమ్ మిర్రర్ ):** ప్రతి విద్యార్థి తమ భద్రత కోసం రోడ్డు భద్రత ప్రమాణాలను, రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని, రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని చౌటుప్పల్ సీఐ జి. మన్మథకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోణి ఎంజేపీటీ పాఠశాల,కళాశాలలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సిఐ జి మన్మథ కుమార్,ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డ్రగ్స్, మత్తుమందులు,గంజాయి మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, చరవాణీ సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, తెలిసిన వాళ్లకు గుర్తు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన విద్యార్థులు కలిగి ఉండాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థుల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీలు జి. రవికుమార్,జీ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు అంతస్తులకు మాత్రమే అనుమతి.. ఏడు అంతస్తుల నిర్మాణం

**బిల్డర్ మధుసూదన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్....**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ లోని ఖానామెట్ గ్రామం సర్వే నంబర్లు 41/12, 41/13లోని అసైన్డ్ భూములలో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్ నంబర్లు 46, 47లో బిల్డర్ మధుసూదన్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల నుంచి మూడు అంతస్తుల (జి౦3) నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఏడు అంతస్తుల (జి౦7) వరకు నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో ఇలాంటి భారీ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు. నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు నిర్మించడం వల్ల భవిష్యత్తులో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి, అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అంతస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని





కోరుతున్నారు. అలాగే అసైన్డ్ భూములలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారుల పాత్రపై కూడా విచారణ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం...**

**నీట్ పేపర్ లీకేజీ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి...**

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూలై 22:** కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో... ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య తెలంగాణ రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావుల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు విచ్చేసి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు రాజ్యాంగబద్ధమైన హక్కులను వినియోగించుకుంటూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీ చార్జీ బల



ప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు జాతీయ స్థాయిలో జరుగుతున్న పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాల వల్ల లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు నీట్ పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి అయిలాపూర్ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ చిన్న మెట్పల్లి సర్పంచ్ రహీం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెల్గూడ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన నీట్ పరీక్షా వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఏఐసీసీ అగ్రనాయకులు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు శాంతియుతంగా యువతకు మద్దతుగా ప్రధాని నివాసం ముందు నిరసన చేపడితే అక్రమంగా అరెస్టు చేసి నేరస్తులను చూసిన విధంగా వారిని చూడడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అని అన్నారు. ఒక దేశ ప్రతిపక్ష నాయకులు నిరసన తెలిపే హక్కు లేదన్నట్టు వారిని అరెస్టు చేయడం అంటే సామాన్య ప్రజలకు ఈ దేశంలో వారి ప్రాథమిక హక్కులను సైతం హరించడమే అని సందర్భంగా తెలిపారు.





గాంధీభవన్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి – (బాలాపూర్ క్రైమ్ మిర్రర్).

# కుట్రలతో కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు బడంగ్‌పేట్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ చిత్రపటాన్ని నిరసన చేస్తూ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విదేశీ నిధులు మరియు బాహ్య ప్రభావాల సహాయంతో దేశంలో కృత్రిమ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వంపై కుట్రలు జరుగుతున్నాయనే ఆరోపణలు చేశారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 58వడివిజన్ అధ్యక్షులు బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవినాయక్, ఫోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, సైదులు, మాజీ కార్పొరేటర్లు భీమ్రాజ్, నందు గౌడ్, చేవ్వ శ్రావణ్, రాజ్ కుమార్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు, బడంగ్పేట్ సర్కిల్ బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నేడు శంకర్‌పల్లిలో 'తెలంగాణ జలసిరి' గోడపత్రిక ఆవిష్కరణ

**-- జల సంరక్షణపై మండల స్థాయి సమావేశం**

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** ఉదయం 11:00 గంటలకు మండల పరిషత్ కార్యాలయం, శంకర్‌పల్లిలో జలసిరి కార్యక్రమం మరియు ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే సమస్యలు, వాటి నివారణకు చేపట్టాల్సిన జల సంరక్షణ చర్యలు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న జల సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన "తెలంగాణ జలసిరి" గోడపత్రికను ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, అలాగే పత్రికా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



# ఖమ్మంలో 23న రెండవ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సదస్సు

### ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో జూలై 23న పెన్షనర్ల సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఎడల అనుసరిస్తున్న విధానాలను అదే రకంగా ఉద్యోగుల మరియు పెన్షనర్ల హెల్త్ కార్డుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్దేశించుకొనుటకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారా ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి ఆరోగ్య ట్రస్ట్ మెంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పెన్షనర్స్ వాయిస్ పత్రిక సంపాదకులు వెంకటరెడ్డి పైడిపల్లి శరత్ బాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సి వి చౌదరి అదేవిధంగా సూర్యాపేట కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల పెన్షనర్స్ ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు తెలిపారు కావున జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా రేపు జరగనున్న సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవంతమైన జాబ్ మేళా..

### 42 మందికి ఉద్యోగ అవకాశాలు




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎమ్ డిగ్రీ కాలేజ్ మరియు నిర్మాణ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా అత్యంత విజయవంతమైంది. ఈ జాబ్ మేళాకు యువతీ యువకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 134 మంది అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొనగా, వారిలో ప్రతిభ కనబరిచిన 42 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు ఖరారయ్యాయి. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలైన ఫాక్స్ కాన్ (ఖీశీఞఎశీఅఅ), డిజిటైడ్, కేఎల్ఎన్ గ్రూప్, ఆదిత్య ఫర్టిలైజర్స్ మరియు యాడ్స్‌వాలా (ూఎంఖుశ్రీఖ) గ్రూప్ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలను అందజేశాయి.దఈ సందర్భంగా కాలేజ్ కరస్పాండెంట్ మేకల రాజేందర్ మాట్లాడుతూ.. వీలైనంతవరకు మరొకరికి సహాయపడడమే" అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు మెరుగుపడేలా, ఇంటర్వ్యూలలో రాణించడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్‌పై ఉచిత శిక్షణనిచ్చి భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో నిర్మాణ్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవత, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, డిగ్రీ ఇంచార్జ్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ నేహా, రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల సమస్యపై ఛలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాండురంగారావు, అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా 91వ విశ్వశాంతి మహాయాగం

### వైభవంగా హోమాలు, పూజా కార్యక్రమాలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహా యాగం 16 రోజులపాటు నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆగస్టు 3 వరకు ఈ హోమ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగనున్నాయి. మహాయాగంలో భాగంగా బుధవారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం, అఘోర పాశుపత రుద్ర హోమాలు, అమృత మృత్యుంజయ హోమాలు మరియు చంద్రగ్రహణ హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ బృహత్ యాగంలో సుమారు 500 మంది రుత్వికులు, వేద పండితులు పాల్గొని విశ్వశాంతి కోసం ప్రత్యేక హోమాలు చేపట్టారు. పండితుల వేద మంత్రోచ్ఛారణలతో కల్వకుర్తి పట్టణ వాడవాడలా మారుమ్రోగింది. యాగశాలలో చేస్తున్న పూజలు, వేదమంత్రాలు పట్టణవాసులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు.. కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం సాయంత్ర వేళ అష్టలక్ష్మి విశేష పూజలు, జ్యోతిర్లింగార్చన, ద్వాదశ జ్యోతిర్లింగార్చన, అభిషేకాలు, అర్చనలు మరియు కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో యాగ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. మరోవైపు యోగశాలలో వివిధ భక్త బృందాల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం, భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. యాగఫలమే ముసురు వర్షం: భక్తుల విశ్వాసం.గత రెండు రోజులుగా కల్వకుర్తి ప్రాంతంలో కురుస్తున్న ముసురు వర్షం యాగఫలమేనని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాగంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగ నిర్వాహకుల ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మందికి పైగా భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, బిచని బాలకృష్ణ, పోల సురేందర్, మదన మురళి, జంగయ్య గౌడు, ప్రకాష్, పెద్దయ్య గౌడు, కల్మచర్ల గోపాల్, బాదం రాఘవేందర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**మంచిర్యాల, జూలై 22 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని ప్రభుత్వ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు నాణ్యమైన టీకా సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం రాజీవ్‌నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సున్నంబట్టివాడ అంగన్‌వాడీ కేంద్రం, పాత మంచిర్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేదరివాడ టీకా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు.ప్రతి బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు టీకాల కార్యక్రమాన్ని సమయపాలనతో నిర్వహించాలని సూచించారు. టీకాలు వేసిన వెంటనే వివరాలను అదే రోజు యు-విన్ పోర్టల్, మాతృశిశు సంరక్షణ (ఎంసీహెచ్) కార్డుల్లో నమోదు చేయాలని, తదుపరి డోస్ తేదీని తల్లులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.బీసీజీ, ఎంఆర్, రోటావైరస్ టీకాలకు ఉపయోగించే ద్రావకాన్ని కలిపిన తర్వాత నాలుగు గంటల్లోపు వినియోగించాలని, విటమిన్-ఏ సిరప్‌ను తెరిచిన ఎనిమిది వారాల్లోపే ఉపయోగించాలని సూచించారు. 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా అందించేందుకు అర్హుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, కలుషిత నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు పెరిగే అవకాశమున్నందున ఆశా, అంగన్‌వాడీ, పురపాలక సిబ్బంది సమన్వయంతో ఇంటింటి సర్వే చేపట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ఆదేశించారు.ప్రతి టీకా కేంద్రంలో అనఫిలాక్సిస్ కిట్, హబ్ కట్టర్లు,



బయోమెడికల్ వ్యర్థాల సంచులు అందుబాటులో ఉంచాలని సూచించారు. టీకా అనంతరం పిల్లలను 30 నిమిషాలపాటు పరిశీలనలో ఉంచాలని, తల్లులకు టీకా వివరాలు, సాధారణ జ్వరం లేదా నొప్పికి పారాసిటమాల్ వినియోగం, తదుపరి సందర్శనలకు ఎంసీహెచ్ కార్డు తీసుకురావడం, పరిసరాల పరిశుభ్రత, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య సిబ్బంది వెంకటసాయి, శైలజ, వనిత, లక్ష్మి, శ్రీకళ, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### 48 గంటల్లోనే నిందితుడి అరెస్ట్, రూ. 1.75 లక్షలు స్వాధీనం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో ఇటీవల జరిగిన వైన్ షాప్ చోరీ కేసును స్థానిక పోలీసులు అత్యంత చాకచక్యంగా కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి చోరీ సొమ్మును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ మహాలక్ష్మి వైన్ షాప్‌లో గత రెండు రోజుల క్రితం రాత్రి దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. షాపు వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన నిందితుడు.. ముందుగా సీసీటీవీ కెమెరాల వైర్లను కత్తిరించాడు. అనంతరం రూ. 1,75,000 నగదుతో పాటు డీవీఆర్‌ను అపహరించి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కల్వకుర్తి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. జూలై 22న పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో.. గాంధీనగర్‌కు చెందిన సిమ్ముల మల్లికార్జున రెడ్డి అలియాస్ చిన్న (32)అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా, వైన్ షాప్‌లో చోరీ చేసినట్లు అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ. 1,75,000 నగదు, ఒక డీవీఆర్, నేరానికి ఉపయోగించిన సుత్తి




మరియు కట్టింగ్ ప్లయర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు అయిన 48 గంటల లోపులోనే నిందితుడిని పట్టుకుని, చాకచక్యంగా వ్యవహరించిన కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఎస్సై కురుమూర్తి, సిబ్బంది చిరంజీవి, నజీరుద్దీన్ లను గౌరవ ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, డీఎస్పీ వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తక్కువ సమయంలోనే నేరాన్ని ఛేదించిన పోలీసు సిబ్బంది పనితీరును స్థానికులు అభినందిస్తున్నారు.

# హిందూ సమాజానికి బిజెపి క్షమాపణ చెప్పాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బిజెపి ర్యాలీలో శ్రీ ఆంజనేయ స్వామి వేషధారణతో ఉన్న వ్యక్తితో బిజెపి జెండా పట్టించి రోడ్డుపై డ్యాన్సులు చేయించిన బిజెపి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలంటూ రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ లక్నోలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వాగతోత్సవ ర్యాలీలో సాక్షాత్తు హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీ ఆంజనేయ స్వామి వేషధారణతో ఉన్న వ్యక్తితో బిజెపి పార్టీ




జెండా పట్టించి డ్యాన్స్ చేయించడం అత్యంత దారుణమని, ఇది కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను, భక్తిభావాన్ని తీవ్రంగా అవమానించడమేనని, రాజకీయ కోసం దిగజార్చే ఇటువంటి చర్యలను హిందూ సమాజం ఎంతమాత్రం సహించదని, ఈ ఘోర అపచారానికి గాను బిజెపి నాయకత్వం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలంటు రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం మంత్రి హోదా వచ్చిన సందర్భంగా కలిసి నోట్ బుక్ లను అందజేసి శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి రాజు ,గోలి ఆంజనేయులు ,బొద్దం మల్లేష్, గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ నిరసనగా

### --- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలోని కనకదుర్గమ్మ సెంటర్లో చిట్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి.ఈ కార్యక్రమంలోచిట్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ, చిట్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పార్టీ నర్సిరెడ్డి, కౌన్సిలర్ దేశపాక లతారాజేష్, నాగిళ్ల సుధాకర్, కో ఆప్షన్ బెల్లి సత్తయ్య, ఇబ్రహీం, ఇమ్రాన్, కొనసం అశోక్,రుద్రవరం లింగస్వామి, ,మెట్టు మనోహర్,అమ్మిరోజు మదన్, రెముడల నరసింహ, కల్లెం నరసింహ, మొబిన్,దాసరి వెంకన్న,దాసరి నరసింహ, సల్ల రాజు, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులకు ఆటంకం ఇద్దరి పై కేసు...



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** నల్లగండ్ల ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డా. శరత్ బాబు, అతని కుమారుడిపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, ఈ నెల 20న వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడగా, ఫుట్‌పాత్‌పై మూసుకుపోయిన మట్టిని హైడ్రా సిబ్బందితో తొలగించి నిల్వ నీటిని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి మళ్లించే ప్రయత్నాన్ని నిందితులు అడ్డుకున్నారని, రోడ్డుపై నిలిచిన నీరు వెళ్లకుండా మట్టి వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారని పేర్కొన్నారు. అలాగే 22న కూడా ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకురావడానికి నిల్వ నీటిని తొలగించే ప్రయత్నం చేస్తుండగా నిందితుడు అక్కడికి వచ్చి అడ్డుపడటంతో పాటు గత మూడు రోజులుగా అధికారిక విధుల నిర్వహణకు ఆటంకం కలిగించాడని, నీటిని తొలగించేందుకు వచ్చిన హైడ్రా సిబ్బందిని కూడా విధులు నిర్వహించకుండా అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.